క్లుప్తంగా

వడ్యాల్ పాఠశాలకు సాయం



బ్యాండ్ అందజేస్తున్న వీడీసీ సభ్యులు

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్ ఉన్నత పాఠశాలకు దాతలు పలువురు ఆర్థికసాయం అందజేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాఠశాలకు గ్రామాభివృద్ధి కమిటీ కోశాధికారి పూసాల లక్ష్మణ్, వీడీసీ సభ్యులు బ్యాండ్, ఇతర పరికరాల కోసం రూ.12వేలు అందించారు. ఇదే గ్రామానికి చెందిన న్యాయవాది లింగాగౌడ్ పాఠశాల అభివృద్ధికి రూ.ఐదు వేలు అందించారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు భూషణ్, గ్రామ కమిటీ సభ్యులు, సర్పంచ్ లలిత, ఉపసర్పంచ్ మోహన్, నల్ల రాజేందర్‌ప్రసాద్, పొలాస గోవర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సౌండ్‌సిస్టం అందజేత



సౌండ్ సిస్టం అందిస్తున్న సాగర్

కడెం: మండలంలోని అంబారిపేట్ గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు ఎంపీటీసీ సభ్యురాలు కట్ల సింధూజ సాగర్ దంపతులు రూ.పది వేల విలువైన సౌండ్ సిస్టంను విరాళంగా అందజేశారు. గణతంత్ర దినోత్సవంలో భాగంగా శుక్రవారం పాఠశాలలో ఉపాధ్యాయులకు అప్పగించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజన్న, నారాయణ, ఎల్లయ్య, మల్లేశ్ తదితరులున్నారు.

బీరువా విరాళం



దాతను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని సిద్దాపూర్ ప్రాథమిక పాఠశాలకు వెంగ్వపేట్ పశువైద్యాధికారి సగ్గం మహేశ్ శుక్రవారం బీరువాను విరాళంగా అందించారు. ఈ పాఠశాలలో చదివిన మహేశ్ కుమారుడు సుప్రతిక్ జన్మదినం సందర్భంగా రూ.20వేలతో బీరువాను కొనుగోలు చేసి పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది శాలువాతో ఆయనను సన్మానించారు.

పారిశుధ్య కార్మికులకు సామగ్రి పంపిణీ



సిబ్బందికి సామగ్రి పంపిణీ చేస్తున్న చైర్మన్

ఖానాపూర్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ శుక్రవారం 40 మంది పారిశుధ్య కార్మికులకు రేడియం జాకెట్లతోపాటు చేతిగ్లౌజ్‌లు ఇతర సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కార్మికులు విధులు నిర్వర్తించేటప్పుడు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కలీల్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మహిళా రైతులకు అవగాహన సదస్సు



రైతులకు విత్తనాలు అందిస్తున్న సభ్యుడు

ఖానాపూర్: మండలంలోని రాజురా గ్రామంలో శుక్రవారం డ్రీమ్ సొసైటీ ఆధ్వర్యంలో వ్యవసాయ అనుబంధ జీవనోపాధిపై మహిళా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ నిర్వాహకులు మాట్లాడారు. రైతులు డెయిరీ ఫాం నిర్వహణలో ఒకే బ్రీడ్‌పై ఆధారపడకుండా మార్పులు చేయాలన్నారు. మేలైన జాతి గేదెలు, ఆవులను ఎంపిక చేసుకుని వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. పచ్చి గడ్డితో అధికంగా పాలిచ్చే అవకాశం ఉంటుంద ని పేర్కొన్నారు. అనంతరం గ్రామ ంలోని 39 మంది రైతులకు హెడ్జ్ లూష్నర్, కోఎఫ్ఎస్31 రకం గడ్డి విత్తనాలను రైతులకు అందజేశారు. కోఆర్డినేటర్ చిన్నయ్య, వీవోఏ లావణ్య తదితరులు ఉన్నారు.

సన్మానం

ఖానాపూర్: కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన బానావత్ గోవింద్‌నాయక్‌ను శుక్రవారం పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. నక్కల రాజన్న, మైస శ్రీనివాస్, ప్రణీత్, రాజ్‌కుమార్, లక్ష్మీనర్సయ్య, మహిపాల్, అభిషేక్ ఉన్నారు.



కుభీర్‌లో జెండా వందనం చేస్తున్న సర్పంచ్ మీరా, నాయకులు



లోకేశ్వరం తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం



నిర్మల్‌లో జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విఠల్‌రెడ్డి

గణతంత్ర వేడుకలు

జిల్లావ్యాప్తంగా శుక్రవారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీలతోపాటు మండల కేంద్రాలు, గ్రామాల్లో జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తి చాటారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్లలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు తమ పార్టీ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా జెండా వందనం చేసి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల వేషధారణ ఆకట్టుకొంది.. అంతకుముందు వీధుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీలు తీశారు.

– సాక్షి నెట్‌వర్క్



సోన్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జెండావిష్కరణలో ఎంపీపీ మానసరెడ్డి, అధికారులు, నేతలు



భైంసాటౌన్ : గుజిరిగల్లి సరస్వతి శిశుమందిర్‌లో మహనీయుల వేషధారణలో చిన్నారులు



నిర్మల్‌టౌన్ : అల్ఫోర్స్‌లో విద్యార్థుల ప్రదర్శన



సోన్: పాక్‌పట్ల ప్రాథమిక పాఠశాలలో..



కడెంలో వందనం చేస్తున్న తహసీల్దార్ సుజాత



బాసర ఆలయంలో జెండా వందనం



భైంసారూరల్: జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ రజాక్



తానూరు: ఎల్వి పాఠశాలలో విద్యార్థుల నృత్యం



దిలావర్‌పూర్: వేడుకల్లో తహసీల్దార్ హిమబిందు



లక్ష్మణచాంద ఎంపీడీవో కార్యాలయం వద్ద..



నర్సాపూర్(జి) తహసీల్దార్ కార్యాలయంలో..



కుంటాలలో జాతీయ జెండాకు వందనం చేస్తూ..



ముధోల్‌లో వందనం చేస్తున్న అధికారులు



దస్తురాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో..



నిర్మల్‌లో బచ్‌పన్ పాఠశాల విద్యార్థుల విన్యాసం



మామడ తహసీల్దార్ కార్యాలయంలో..

నేడు ఎమ్మెల్యే పర్యటన

ఖానాపూర్: మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే బొజ్జు పర్యటిస్తారని పీఆర్వో వికాస్ ఓ ప్రకటనలో తెలిపారు. బీర్నంది గ్రామంలో పాఠశాల భవనం, సుర్జాపూర్ టూ సదర్‌మాట్ బీటీ రోడ్డు పనులు, తర్లపాడ్ టూ ఖానాపూర్ రెంకోని వాగు వంతెన నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొంటారని పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రం ప్రారంభించి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేస్తారన్నారు. అనంతరం పట్టణంలోని జేకే ఫంక్షన్‌హాల్‌లో ఖానాపూర్, పెంబి మండలాల్లోని కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారని వివరించారు.

పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహావిష్కరణ



విగ్రహం ఆవిష్కరిస్తున్న భోజాబాయి

కుంటాల: మండలంలోని పెంచికల్‌పాడ్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సరస్వతీ దేవి విగ్రహాన్ని సర్పంచ్ కదం భోజాబాయి ఆవిష్కరించారు. విగ్రహం ఏర్పాటుకు వారు తన వంతుగా రూ.50వేలను వెచ్చించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కదం దిగంబర్ పటేల్, ఉపసర్పంచ్ కిష్టయ్య, హెచ్ఎం ఎల్లన్న, ఎస్ఎంసీ చైర్మన్ బాబారావు, చంద్రకాంత్, కార్యదర్శి సారిక పాల్గొన్నారు.

సాగుతున్న ఇసుక అక్రమ దందా



ఎర్వచింతల్ వాగులో నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్

ఖానాపూర్: మండలంలో ఇసుక అక్రమ దందా ఆగడం లేదు. ఆయా గ్రామాల్లోని వాగులు, వంకల నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తుండటంపై 'సాక్షి'లో ఇటీవల ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టారు. అక్రమ నిల్వలను సీజ్ చేయడంతోపాటు అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కానీ అక్రమార్కుల తీరు మారడం లేదు. గత మూడు రోజులుగా కడెం వాగులోంచి ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతుంది. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఉపాధిహామీ పనులపై గ్రామసభలు



గోసంపల్లెలో మాట్లాడుతున్న సిబ్బంది

ఖానాపూర్: మండలంలోని సేవ్యానాయక్ తండా, గోసంపల్లె, కొత్తపేట్, చందునాయక్ తండాల్లో శుక్రవారం ఉపాధిహామీ పనులపై గ్రామసభలు నిర్వహించారు. కొద్దిరోజుల కిందట ప్రారంభమైన సామాజిక తనిఖీలో భాగంగా తనిఖీ బృందం సభ్యుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా 2022–23 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల వివరాలను సిబ్బంది గ్రామసభలో చదివి వినిపించారు. శనివారం మండలంలోని బావాపూర్(ఆర్), సుర్జాపూర్, సత్తనపల్లి, దిలావర్‌పూర్, మస్కాపూర్, తర్లపాడ్, సింగాపూర్, ఎర్వచింతల్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మల్లేశ్ తెలిపారు. ఆదివారం రాజురాలో, సోమవారం బాదనకుర్తి, దేశ్యానాయక్ తండాలో, మంగళవారం మేడంపల్లి, అడవిసారంగాపూర్, కొలాంగూడ, బావాపూర్(కె), బీర్నంది, గోడలపంపు, పాత ఎల్లాపూర్, తర్లపాడ్, ఎక్బాల్‌పూర్ గ్రామాల్లో ఉపాధి గ్రామసభలు జరగనున్నట్లు పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో గుగ్లావత్ రమేశ్, టీకు గంగారాం, కాసవేని సునీత, తిరుపతి, గంగాధర్, ప్రశాంత్, అశోక్, రాజశేఖర్, ఆర్పీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లోనే కేవైసీ చేసుకోవాలి

ఖానాపూర్: హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు కేవైసీ చేసుకోవడానికి నిర్మల్‌కు వెళ్తూ ఇబ్బందులు పడుతున్న విషయమై ఈనెల 18న సాక్షిలో వినియోగదారులకు ఇక్కట్లు అనే శీర్షికన కథనం ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. ఈ విషయమై శుక్రవారం పట్టణంలో మున్సిపల్ చైర్మన్ రాజేందర్ విలేకరులతో మాట్లాడారు. హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు నిర్మల్ వెళ్లకుండా ఖానాపూర్‌లోనే కేవైసీ చేసుకోవాలని సూచించారు. హెచ్‌పీ గ్యాస్ కార్యాలయం వద్ద శనివారం ఉదయం 8 గంటల నుంచి కేవైసీ చేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఖానాపూర్: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేశ్ తండ్రి నర్సయ్య గురువారం మృతి చెందాడు. శుక్రవారం కరీంనగర్‌లోని తమ నివాసంలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు వారిని పరామర్శించారు. అనంతరం నర్సయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. దయానంద్, చిన్నం సత్యం, నిమ్మల రమేశ్, షబ్బీర్ పాషా, రాజునాయక్, శంకర్, శేషాద్రి ఉన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. ప్రమాదం జరిగేదాకా చూస్తారా?



నర్సాపూర్(జి): మండలంలోని గొల్లమాడ–బూర్గుపల్లి(జి) గ్రామాల మధ్య ఉన్న బీటీ రోడ్డు భారీ వర్షాలకు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో నిత్యం ఓ ప్రైవేటు పాఠశాల బస్సు , ఇతర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రివేళ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదం జరగకముందే అధికారులు మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: సూర్యతేజగౌడ్, పీఆర్ ఏఈ, ఫోన్: 77028 88482

మాంసం దుకాణదారులకు జరిమానా



జరిమానా విధిస్తున్న ఇన్‌స్పెక్టర్ అనీస్

భైంసాటౌన్: పట్టణంలోని పలు మాంసం విక్రయ దుకాణదారులకు శుక్రవారం మున్సిపల్ అధికారులు జరిమానా విధించారు. గణతంత్ర దినోత్సవం రోజున నిబంధనలకు విరుద్ధంగా పలువురు చికెన్, మటన్ దుకాణదారులు మాంసం విక్రయించడంతో మాంసం స్వాధీనం చేసుకుని నలుగురు దుకాణదారులకు రూ.2వేల వరకు జరిమానా విధించినట్లు మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అనీస్ తెలిపారు. ఆయన వెంట శానిటరీ జవాన్లు ఉన్నారు.

పాఠశాల తీపిగుర్తులపై పాట విడుదల



పాటను విడుదల చేస్తున్న చిత్రబృందం

నిర్మల్‌ఖిల్లా: బాల్యం, పాఠశాల చదువు, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చేలా ఓ పాటను జిల్లాకేంద్రంలో చిత్రీకరించారు. ఇటీవలే ఈ పాట షూటింగ్ పూర్తవగా నిర్మల్‌లోని శాంతినికేతన్ పాఠశాలలో శుక్రవారం విడుదల చేశారు. ఈసందర్భంగా దర్శకుడు కృష్ణవర్మ మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి జీవితంలో బాల్యం అందమైన జ్ఞాపకమన్నారు. పాఠశాల జీవితంలో కలిగే అనుభవాల ఆధారంగా ఈ పాటను చిత్రీకరించామన్నారు. ఇప్పటికే యూట్యూబ్‌లో 'కృష్ణవర్మ ఆర్ట్స్ అండ్ మూవీస్'ఛానల్ ట్రెండింగ్‌లో దూసుకుపోతుందని.. ఈపాట ద్వారా మరింత పేరు వస్తుందని ఆకాంక్షించారు. పాటను సిద్ధ శ్రీకాంత్ రాయగా మహేందర్ ఆలపించారు. నిర్మాతలుగా మధు, తిరుమలరావు వ్యవహరించగా.. కిరణ్‌వర్మ ఫొటోగ్రఫీ అందించారు. శాంతినికేతన్ పాఠశాల డైరెక్టర్ పద్మనాభగౌడ్, కరస్పాండెంట్ భగవతి, ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ చేతుల మీదుగా 'స్కూల్ లైఫ్'టైటిల్‌తో పాటను విడుదల చేశారు.

మెరుగైన వైద్య సేవలపైనే దృష్టి

- ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్
- భైంసా ఏరియా ఆసుపత్రి సందర్శన
- బెడ్ల సంఖ్య పెంచాలని వైద్యులకు సూచన



ఆసుపత్రిలో జాతీయ జెండా ఎగురవేసి వందనం చేస్తున్న ఎమ్మెల్యే రామారావ్ పటేల్

భైంసా/భైంసాటౌన్: పేదప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంపైనే ప్రత్యేక దృష్టి సారిస్తామని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం భైంసాలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఆరోగ్యశ్రీ,, జనరల్ వార్డులకు వెళ్లి రోగులతో మాట్లాడి పలు వివరాలు తెలుసుకున్నారు. రోగుల సంఖ్య పెరుగుతున్నందున బెడ్ల సంఖ్య పెంచాలని వైద్యులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న గదులు, బెడ్ల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సూపరింటెండెంట్ కాశీనాథ్‌తో ఆసుపత్రి ఆధునీకరణపై చర్చించారు. వైద్యసిబ్బంది అన్ని వేళలా అందుబాటులో ఉంటూ పేదలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వారి వెంట భైంసా ఎంపీపీ రజాక్ పలువురు ఉన్నారు. అంతకుముందు గణతంత్ర వేడుకల్లో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరించారు.